నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మెదక్

ఆదివారం 24 డిసెంబర్ 2023
SUNDAY, DECEMBER 24, 2023

MEDAK

పేజీలు : 8
PAGES




సిద్దిపేటలో కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

# తుదిశ్వాస వరకు ప్రజాసేవ చేస్తా..

**సిద్దిపేట పెద్ద దవాఖానను సద్వినియోగం చేసుకోవాలి**

- కరోనా ప్రబలకుండా జాగ్రత్తలు వహించాలి
- వైకుంఠవాసుడి కృపాకటాక్షాలతో అందరూ సుభిక్షంగా ఉండాలి
- గాడ్ విజన్ అసోసియేషన్ పాస్టర్ల యూనియన్‌కు వేతనం అందిస్తా
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు
- సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల అందజేత
- క్రిస్మస్ వేడుకలు, విశ్వ హృదయ సమ్మేళనానికి హాజరు
- ముక్కోటి వేడుకలకు హాజరై పూజలు

8

తన తుదిశ్వాస వరకు ప్రజలకు సేవ చేస్తానని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. శనివారం సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో 153 మందికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందజేశారు. 120 మందికి 59 జీవో పట్టాలు పంపిణీ చేశారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని సిద్దిపేట వేంకటేశ్వరస్వామి దేవాలయం, పారుపల్లి వీధిలోని పాత వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. గాడ్ విజన్ అసోసియేషన్, పాస్టర్స్ యూనియన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకల్లో, రిశీ ప్రభాకర్ విద్యా కేంద్రం ఆధ్వర్యంలో సిద్దిపేట వైశ్య సదనంలో నిర్వహించిన విశ్వ హృదయ సమ్మేళనంలో ఎమ్మెల్యే హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిద్దిపేట నియోజకవర్గంలో ఇప్పటి వరకు 11 వేల మందికి కల్యాణలక్ష్మి ద్వారా రూ.93 కోట్ల ఆర్థిక చేయూతనిచ్చి, పేదింటి ఆడబిడ్డల పెండ్లికి ఆసరాగా నిలిచామన్నారు. సిద్దిపేటలో కార్పొరేట్ స్థాయిలో దవాఖాన ఏర్పాటు చేశామని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కరోనా కేసులు నమోదవుతుండడంతో ప్రజలంతా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అందరికీ అన్నివేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. – సిద్దిపేట, డిసెంబర్ 23



సిద్దిపేటలో హాజరైన లబ్ధిదారులు



సంగారెడ్డిలోని వైకుంఠపురంలో ఉత్తరద్వార దర్శనానికి తరలివస్తున్న భక్తులు

ఉత్తర ద్వార దర్శనం.. మోక్షమార్గం



కొండపాక ఆనంద నిలయంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి

# వైకుంఠపుర నివాసా.. మనసాస్మరామి

- వైష్ణవాలయాలకు పోటెత్తిన భక్తులు
- ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు
- గోవింద నామంతో మార్మోగిన ఆలయాలు
- వేంకటేశ్వరస్వామి సేవలో ప్రముఖులు

లోపలి పేజీల్లో..

వైకుంఠ పురనివాసా.. మనసాస్మరామి.., గోవిందా గోవిందా అంటూ విష్ణు నామావళితో ఉమ్మడి జిల్లాలోని వైష్ణవాలయాలు మార్మోగాయి. ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా శనివారం జిల్లావ్యాప్తంగా వేంకటేశ్వరస్వామి ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఉదయం 4 గంటల నుంచే భక్తులు పెద్దసంఖ్యలో ఉత్తర ద్వారం నుంచి స్వామి వారిని దర్శించుకునేందుకు బారులుదీరారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్దసంఖ్యలో తరలిరావడంతో ధర్మ దర్శనానికి రెండు నుంచి మూడు గంటల సమయం పట్టింది. మంత్రులతోపాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రముఖులు స్వామివారిని దర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాల కమిటీల ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. భక్తుల కోసం అన్నదానాలు చేశారు. – న్యూస్ నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ, డిసెంబర్ 23



హుస్నాబాద్‌లో క్రైస్తవులకు కానుకలు అందజేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

# హామీలు నెరవేర్చడమే లక్ష్యం

- ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తా
- క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి కృషి
- హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యం
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్
- క్రిస్మస్‌ను ఆనందంగా జరుపుకోవాలి
- సిద్దిపేట కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్
- హుస్నాబాద్‌లో క్రిస్మస్ వేడుకలు, కానుకల పంపిణీ

6

గోనెసంచుల కుంభకోణంలో

# నిజాలు తేల్చాలి

- విజిలెన్స్ శాఖతో విచారణ జరిపించాలి
- బాధ్యులపై క్రిమినల్ కేసులు పెట్టాలి
- ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి
- పీహెచ్‌సీల్లో వైద్యులు, స్టాఫ్‌ను నియమించాలి
- మెదక్ జడ్పీ చైర్‌పర్సన్ హేమలతాగౌడ్
- మెదక్ కలెక్టరేట్ ఆడిటోరియంలో జడ్పీ సాధారణ సర్వసభ్య సమావేశం
- హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు

4




మెదక్ మెడికల్ కాలేజీని

# ప్రారంభించాలి

- ప్రజా తీర్పును శిరసావహిస్తాం
- ప్రజలకు నష్టం జరిగితే గళమెత్తుతాం
- పేదవారికి మెరుగైన వైద్యం అందించాలి
- కక్షసాధింపు చర్యలను సహించం
- బీఆర్ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

8



మెదక్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి